www.asthram.com
RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

శనివారం 16
ఆగస్టు 2025
హైదరాబాద్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-

## ఒడితల జన్మదిన సందర్భంగా కార్యకర్తల జోష్

### ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న పార్టీ శ్రేణులు కార్యకర్తలు



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం బచ్చుల శ్రీకాంత్** హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ బాబు జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని కమలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా జరుపుకోనైనది, కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, అనంతరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించ నైనది ఈ కార్యక్రమంలో 300 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కమలాపూర్ మండల భీంపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవాజి పద్మ కుమార్ స్వామి ఎంపీటీసీ తోట శంకరయ్య వాసాల శ్రీను కొల్లూరు రమేష్ బండ శ్రీధర్ తాళ్లపల్లి గణేష్ . శరత్. ఎండి తాజ్ శ్రీనివాస్. రాజు. గణేష్. రాజన్. తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ బానిసత్వంలోకి తెలంగాణ పోయింది



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి
- 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇవ్వాళ 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుంది

హైదరాబాద్

పంద్రాగస్టు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పో యిందని, తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కో ల్పోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలం గాణ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొని, జాతీయ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో కులాలు, ఎన్నో మతా లు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న - మిగతా3లో



### ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల

# ప్రారంభోత్సవాలు

- సీఎం చేతుల మీదుగా కార్యక్రమం
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి డేట్ ఫిక్స్
- పూర్తయిన ఇళ్లను ప్రారంభించనున్న సీఎం రేవంత్
- నియోజకవర్గాల్లో కార్యక్రమం ప్రారంభించనున్న ఎమ్మెల్యేలు



### ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను

# దెబ్బతీసేందుకు కుట్ర

- ధర్మస్థళ తవ్వకాలపై శివకుమార్ సంచలన వ్యాఖ్యలు
- త్వరలోనే నిజం నిలకడ మీద తెలుస్తుంది
- “నేను ఇప్పటికీ ధర్మస్థళ మంజునాథస్వామి భక్తుడినే
- ధర్మస్థల వీరేంద్రహెగ్డే చేసిన సేవలను గౌరవిస్తాం

# ఘనంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జన్మదిన వేడుకలు..



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** జమ్మికుంట పట్టణం దేశిని కోటి ఆధ్వర్యంలో హుజురాబాద్ ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వోడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తాలో పట్టణ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే శివాలయంలో దేశిని కోటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడిదల ప్రణవ్ బాబు కి ఘనంగా గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. వేద పండితులు. ముస్లిం పెద్దలు ఇమామ్లు . చర్చి పాస్టర్ల. దీవించడం జరిగింది. ప్రణవ్ బాబు ఇట్టి కార్యక్రమం గురించి మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించిన వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు అని చెప్పారు ఈ సందర్భంగా దేషిని కోటి .సుంకరి రమేష్ ములుగురి సదయ్య పరుశురాం మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయినప్పటికీ వోడితల ప్రణవ్ బాబు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నారు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తున్నారు ఇందిరమ్మ ఇళ్లయితేనేమి సీఎం రిలీఫ్ ఫండ్ అయితే నేమి ఇంచార్జ్ మినిస్టర్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు అందేలా కృషి చేస్తున్నారు ఇలాంటి మంచి మనసున్న వ్యక్తి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము. ఇట్టి కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మార్కెట్ డైరెక్టర్స్ దేవస్థానం డైరెక్టర్స్ మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు వార్డు అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు సుంకరి రమేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు.

జమ్మికుంట పట్టణంలో హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని



స్థానిక వినాయక గార్డెన్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ వొడితల ప్రణవ్ బాబు హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ప్రజారంజక పథకాలను హుజురాబాద్ ప్రజలకు అందిస్తున్నటువంటి ప్రణవ్ బాబు గారి జన్మదినం ఒక వేడుకగా మాత్రమే కాకుండా, ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఒక మహత్తర రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యువజన కాంగ్రెస్ సైనికులుగా గర్వపడుతున్నామని అన్నారు. ప్రాణాన్ని మించింది ఇంకొకటి లేదు. ప్రాణాన్ని రక్షించేది రక్తదానం అలాంటి ఈ పుణ్యకార్యంలో యువజన కాంగ్రెస్ సైనికులు అందరూ తమ విలువైన సమయం, శక్తి రక్తదానం చేసి మరొక ప్రాణాన్ని రక్షించే గొప్ప సేవ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మనం రక్తదానం చేస్తున్నామంటే, రేపు అనాథలకో లేదా ఆకస్మాత్తుగా ప్రమాదానికి గురైన వారికో, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికో కొత్త జీవితాన్ని అందించడంలో ఈ రక్తదానం గొప్ప సంజీవని అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు. ఇదే మానవత పథంలో యువత అంతా కూడా ఏకమై సమాజసేవలో పాలుపంచుకోవాలని కోరుకుంటూ వొడితల ప్రణవ్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం సేవ చేసేందుకు ఆ భగవంతుని కృప ఉండాలని, రాబోయే రోజుల్లో గొప్ప గొప్ప పదవులు అధిరోహించి, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మన్నలను మరింత గొప్పగా పొందాలని కోరుకుంటున్నామని అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు గారు సందర్శించి రక్తదానం చేసిన రక్త దాతలు అందరికీ ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపి, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే, మానవత్వ ధోరణితో ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు రెడ్ క్రాస్ సొసైటీ వారికి వైద్య సిబ్బందికి, రక్తదాతలందరికీ బుడిగె



శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పర్లపల్లి నాగరాజు గారి ఆధ్వర్యంలో ఓడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు. స్పందన అనాథ ఆశ్రమంలో అన్నదానం జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మరియు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో కొత్తపల్లి లోని స్పందన అనాథ ఆశ్రమం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓడితల ప్రణవ్ ముఖ్య అధితిగా పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు అన్నదానం చేసారు. స్వీట్స్,ఫ్రూట్స్ మరియు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసారు.అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మరియు ఓడితల ప్రణవ్ వీరు ఇద్దరు కూడా పేద ప్రజల పక్షాన ఉంటూ యువతకు, విద్యార్థులకు, రైతులకు ప్రతి సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేస్తున్నారు. అని అన్నారు వీరు ఇద్దరు నేతలు రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో అష్ట అశ్వర్యలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్,మండల అధ్యక్షులు వీరమనేని పర్శరామ్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురి సదయ్య, మాజీ ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ దేశిని కోటి, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య,మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్, తాళ్లపల్లి శ్రీనివాస్, ఏగ్గడి సాధనందం, మనుపటి సూర్య, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుకా శివకుమార్, మండల అధ్యక్షురాలు తోట స్వప్న, యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు మహ్మద్ సజ్జు, గంగారపు మహేష్ కాంగ్రెస్, పంజాల అజయ్, నాయకులు బోయిని కుమార్, శ్రీనివాస్ యాదవ్, అంబాలా రజినీకాంత్, బుర్ర కుమార్, జంపన్న, పాతకాల అనిల్, సాగర్ల మహేష్, పాతకాల ప్రవీణ్, గుల్లి ప్రతాప్, పిడుగు భాగ్య, గురుకుంట్ల అంజి,పర్లపల్లి అభిలాష్,అనిల్, రాకేష్, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్, నాయకులు పాల్గొన్నారు.



# మేఘ విస్ఫోటం.. శిథిలాల కింద 500 మందికి పైనే

- “కిశ్త్‌వాడ్‌లో చోటుచేసుకున్న క్లౌడ్ బరస్ట్‌లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నా
- కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 దాటొచ్చని చెబుతున్నారు.
- ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి
- అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా




# 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ?!

- లోక్‌సభలో విపక్ష నేత మరింత స్వరం పెంచి ‘ఈ చోరీ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాలేదని.. చాలా చోట్ల జరిగింది”
- 2019 లోక్‌సభ ఎన్నికల్లో అనుమానాస్పద రీతిలో అధికార పార్టీ కొన్ని సీట్లు గెల్చుకుందనేది ఆ ప్రొఫెసర్ వాదన.
- ఆ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలు చాలానే సాధించింది.

# స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ, బాలాజీనగర్: స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల అధ్యక్షులు నలసాని తిరుపతి రెడ్డి విచ్చేశారు తిరుపతి రెడ్డి కి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రావుల ఉపేందర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. జాతీయ గీతాలాపనతో ప్రాంగణం మారుమోగింది ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు నాటకాలతో సభా ప్రాంగణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర అతిథుల ప్రశంసలు పొందాయి ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది సమన్వయంతో ఈ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యాయి. శ్రీ రావుల ఉపేందర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులని దేశం కోసం పాటుపడిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే దేశభక్తిని పెంపొందించడం తమ పాఠశాల లక్ష్యమని అన్నారు.

# పాలకులు మారినా స్వాతంత్ర్య ఫలాలు దక్కని ప్రజలు కార్మికులు





**- సిపిఐ, ఏఐటియుసి నాయకులు.**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగస్టు 15** దేశంలో పాలకులు మారినా ప్రజలకు, కార్మికుల కు ఇంకా స్వాతంత్ర్య ఫలాలు దక్కలేదని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు తో పాటు ఆరెల్లి పోషం లు జాతీయ పతాకాలను ఆవిష్కరణ చేయగా , అనంతరం మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధులు వారి ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి ప్రాణత్యాగాలు చేసి మనకు ఈ స్వాతంత్ర్యాన్ని అందించారని పేర్కొన్నారు. ఆర్థిక సామాజిక అసమానతలు తొలగిపోయి , బడుగు బలహీన వర్గాల పేద ప్రజలందరికి సమన్యాయం, సమాన హక్కులు అందినప్పుడే ఈ దేశం మిగతా దేశాల కంటే ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అదేవిధంగా దేశ అభివృద్ధిలో కూడా సింగరేణి సంస్థ యొక్క కార్మికుల కృషి ఎంతగానో ఉందని ప్రాణ త్యాగాలతో నేడు మనం పునాదులను వేసుకుని సంస్థని అభివృద్ధి దిశగా ప్రయాణం సాగిస్తూ ఉన్న కార్మికులకు చెందిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు సయ్యద్ సోహేల్, బలుసు రవి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# రామగుండము కమిషనరేట్ ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీపీ





**- స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**- భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి**

**- రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సిపి**

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని ఆగస్టు 15** రామగుండము కమిషనరేట్ కార్యాలయం నందు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండము కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు భారతదేశ మంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు. పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై, శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ , ఎ ఓ శ్రీనివాస్, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి సందీప్ సంధ్య, సిసి హరీష్ వివిధ వింగ్స్ , సిపిఓ, ఎ ఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 79వ స్వాంతంత్ర్య దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా కార్యాలయం యశ్వంతాపూర్ నందు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం



**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** 79వ స్వాంతంత్ర్య దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా కార్యాలయం యశ్వంతాపూర్ నందు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మరియు జనగామ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ బి ఆర్ ఎస్ నాయకులు బండ యాదగిరి రెడ్డి,రాజు,రామకృష్ణ తదితరులు

## అంబేత్కర్ నగర్ 14వ వార్డ్ కమిటీ హాల్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జీవన్ గ్రీన్ హెూప్ సొసైటి చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి తదనంతరం దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎందరో యోధులు, మేధావులు చేసిన పోరాట ఫలం స్వాతంత్ర్యం. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ విశిష్టత. ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న ఈ ప్రత్యేకతను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తూ..సోదరభావంతో మెలుగుదాం. దేశ ఐక్యతను ఇనుమడింపజేద్దాం అని అన్నారు ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి రాజు , మచ్చ బాలనర్సయ్య, మల్లేష్, గన్ను కార్తీక్, తిరుమల్ ఉల్లోజు భాగ్యలక్ష్మి, సుజాత, మేఘన, అండాలు , మానస తదితరులు పాల్గొన్నారు

## కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా పండుగ



**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో కార్పెంటర్స్ జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబ చారి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు కోశాధికారి సాతెల్లి రాజు యూత్ అధ్యక్షులు సరబోజు రాజు ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ సహాయ కార్యదర్శి సుత్తోజు వీరాచారి మహిళా సంఘం అధ్యక్షురాలు గంగాభవాని అలాగే సంఘ సభ్యులు కాసోజు సంతోషి మడిపోజు రాములు సిద్దూజు రమేష్ బండ్ల మల్లేశం సంబోజు బ్రహ్మాచారి పడకంటి చంద్రమౌళి కాసాల నరసింహ చారి మరియు మొదలగు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## ఘనంగా శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు




**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు సంఘ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు తెలంగాణ సాధించుకుంటే మన బతుకులు మారుతాయనే ఆలోచనతో ఆత్మ బలిదానం చేసుకున్న తన ఆత్మకు శాంతి చేకూరాలంటే విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రంగాలలో ఆదుకోవాలని అప్పుడే తన ఆత్మకు శాంతి కలుగుతుందని ప్రభుత్వము ఉచిత పథకాలను తగ్గించి అర్హత కలిగిన ప్రతి పేదవాడికి విద్యా వైద్యం ఉచితంగా అందిస్తే సరిపోతుందని అనవసరమైన ఉచిత పథకాలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్ధిరాములు కోశాధికారి సాతెల్లి రాజు యూత్ అధ్యక్షులు సరబోజు రాజు మరియు చెల్లోజు నవీన్ సుత్తోజు వీరాచారి కాసోజు సంతోష్ మద్దోజు గంగాభవాని సంబోజు బ్రహ్మాచారి బండ్ల మల్లేశం సిద్దోజు రమేష్ మొదలగు కార్యకర్తలు పాల్గొని శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలను అంగరంగ మహా వైభవంగా నిర్వహించినారు

# బీసీలకు బిజెపి వ్యతిరేకం

**స్థానిక ఎన్నికల్లో స్వతంత్రంగానే పోటీ చేస్తాం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య**

**మణుగూరు, ఆగష్టు 15 సామాన్యుడి అస్త్రం:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య అన్నారు. శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం ఉన్నారని లెక్కలు తేల్చి చెప్పిందన్నారు. అసెంబ్లీలో కూడా బిల్లు పెట్టి ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపించడం జరిగిందని తెలిపారు అక్కడున్న కేంద్ర ప్రభుత్వం దానిని పార్లమెంట్లో పెట్టి ఆమోదింప చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా 42 శాతంలో ముస్లింలు ఉన్నారని సాకుతో బిసి రిజర్వేషన్ ని బిజెపి అడ్డుకుంటుందని మండిపడ్డారు. బిజెపి ఎప్పుడు కూడా మైనార్టీ ప్రజల ఉన్నచోట అది ముస్లింలు ఉన్నచోట హిందువులకు ముస్లింలకు మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తూ ఉంటుందన్నారు. బిజెపి 42 శాతంలో 10 శాతంగా ఉన్న ముస్లింలు, మరి ఆధిక్యంగా ఉన్న హిందువులను ఎందుకు కాదంటుందనేది ప్రజలందరూ గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలపడాలంటే ముస్లింలను అన్ని విధాలుగా దెబ్బతీయాలని ముస్లింలను బూచిగా చూపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నదని అన్నారు. ప్రతి ఎన్నికలలో ముస్లింల మధ్య హిందువుల మధ్య గొడవలు పెట్టడానికి ప్రచారస్త్రాలుగా




ఉపయోగించుకుంటుందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించే వరకు పార్లమెంటులో ఆమోదించే వరకు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఎం స్వతంత్రంగానే పోటీ చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. ఒకటి రెండు హామీలను అమలు చేసిన అవి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలిపారు. హామీల అమలుకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగానే ఉన్నామని ఒంటరిగానే పోటీ చేయాలనుకున్నామని అన్నారు. ఎవరైనా కలిసి వస్తే ఆలోచిస్తామని అన్నారు. పోరాట పందాను విడువబోమని అన్నారు. జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏ జే రమేష్, సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గద్దల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, బొల్లం రాజు, ఉప్పతల నరసింహారావు, పల్లపు నాగేశ్వరరావు, పసునూరి సంజీవరెడ్డి, కోండ్రు గౌరీ, గుండె భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్ బిఎంఎస్

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని ఆగస్టు 15** గోదావరిఖని కేంద్ర కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన అనంతరం యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు, కుటుంబ సభ్యులకు పారిశ్రామిక ప్రాంత ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు, ఆగస్టు,15 1947 భారతదేశ చారిత్రాత్మకమైన ఘట్టమని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన దేశంలో ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉన్నదని పురోగతి సాధించవలసిన లక్ష్యం ముందున్నదని శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచ దేశాలలో మొదటి స్థానం రావడానికి ప్రతి భారతీయ పౌరుడు బాధ్యతగా ఉండాలని సంస్థ ప్రగతి దేశ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని కోరినారు సింగరేణి సంస్థ అత్యధికంగా ఆర్థిక వనరులు ప్రభుత్వాలకు చెల్లిస్తున్నదని పన్నుల రూపేనా వేలకోట్ల రూపాయలు చెల్లిస్తున్న సింగరేణి సంస్థ ప్రభుత్వాలు నూతన బొగ్గు గనుల ప్రారంభం దిశగా పనిచేయాలని సంస్థ 13 దశాబ్దాల ప్రయాణంలో అనేక సవాలను ఎదుర్కొని కార్మికుల కష్టం శ్రమను గుర్తించవలసిన అవసరం యాజమాన్యం పై ఉన్నదని రాబోవు కాలంలో నూతన బొగ్గు గనులతో ఉద్యోగ భద్రత నూతన ఉద్యోగ అవకాశాలు పారిశ్రామిక




ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసినారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి,సంగాని సాంబయ్య జాయింట్ సెక్రెటరీ, మేడ రామ్మూర్తి ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఎల్లావుల కోటయ్య, రాజశేఖర్, పిట్ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్ తాట్ల లక్ష్మయ్య పోతరాజు భాస్కర్ తుమ్మ గట్టయ్య పుప్పాల నాగేంద్రప్రసాద్ పోరండ్ల వెంకటేశం,దొంతుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, సాయవేణి సతీష్ ఏరియా కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రామగుండం ఏరియా వన్


# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తాల్ ):** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా వాసుదేవపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ తండ్రి పాత్లావత్ సక్రియా గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న మరొక్షణమే దశరథ్ నాయక్ వాసుదేవ్ పూర్ చేరుకొని స్థానిక నాయకులతో కలిసి సక్రియ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సక్రియ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సక్రియ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మాజీ సర్పంచ్ నరేందర్ తో పాటు వారి కుటుంబాన్ని ఓదార్చి, వారి కుటుంబంలో మనోధైర్యాన్ని నింపారు. అనంతరం దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి నేరుగా మాధారం గ్రామానికి చేరుకున్నారు. మాదారంలో గ్రామంలో గురువారం సాయంత్రం ఆమంచ కృష్ణయ్య అనే రైతు పొలంలో మృతి చెందారు. ముందుగా వారి కుటుంబాన్ని పరామర్శించి కృష్ణ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గురువారం సాయంత్రం కృష్ణయ్య తన వ్యవసాయ పొలంలో కరిగెటు దున్నతుండగా ట్రాక్టర్ తిరగబడి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. విషయం తెలుసుకోవడంతో దశరథ్ నాయక్ కంటతడి పెట్టుకున్నారు. అనంతరం కృష్ణయ్య మృతదేహానికి పూలమాలయసి నివాళులర్పించారు. తదుపరి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యుల్లో మన ధైర్యాన్ని నింపి కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం





మైసిగండి గ్రామపంచాయతికి చెందిన కెతావత్ చందన్ వారి మాతృమూర్తి కెతావత్ సాలీ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్నారు. సాలి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సులోచన సాయిలు హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ మంజుల చంద్రమౌళి ప్రియా రమేష్ సక్రి మాజీ డైరెక్టర్ లయక్ అలీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గణేష్ నాయకులు కృష్ణయ్య బాలకృష్ణ రాజేందర్ యాదవ్ జలీల్ నరేష్ గణేష్ మహేందర్ చందు శ్రీను మల్లేష్ గోపాల్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆగస్టు పంద్ర జండావూత్సవాలు



**జూలూరుపాడు సామాన్యుడు అస్త్రం (ఆగస్ట్ 15)**పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల జూలూరుపాడు నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులతో డాన్సులు క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ఫార్మేట్ అసెస్మెంట్ లో ప్రగతి సాధించిన విద్యార్థులకు ఒకటి రెండు మూడు బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు నేతాజీ గారు సహోపాధ్యాయులు సీతారాములు మహేష్ పద్మ స్వరూప మొదలగు వారు పాల్గొన్నారు.

## జూలూరుపాడు సర్కిల్ ఆఫీస్ లో పంద్రాగస్ట్ నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి



**సామాన్యుడు అస్త్రంఆగస్టు 15)** జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో సిబ్బంది పాల్గొని, జాతీయ జెండాకు వందనం చేశారు

## జండా ఆవిష్కరణ చేసిన బీజేపీ

**జూలూరుపాడు అధ్యక్షులు రమేష్**



**జూలూరుపాడు సామాన్యుడు (ఆగస్టు 15)**79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పడమట నర్సాపురంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయాల త్యాగాలను గుర్తుచేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి రామరావు,యువ మోర్చా అధ్యక్షుడు రాంబాబు,గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి,కార్యదర్శి బాబులాల్,సోషల్ మీడియా కన్వీనర్ చరణ్,చంద్రశేఖర్,హరిబాబు,రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు




**గజ్వేల్-ప్రజ్ఞాపూర్** మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ బాలకృష్ణ 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పుర ప్రముఖులు, నాయకులు,ఉన్నంత అధికారులు, కార్యాలయ మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, అంబేడ్కర్ గారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి, మువ్వన్నెల జెండా ఎగురవేసి, స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు, అరటి పండ్లు అందజేశారు. కమీషనర్‌జి పురపాలక సంఘ గజ్వేల్-ప్రజ్ఞాపూర్

## 79 వ జాతీయ పతాక ఆవిష్కరణ

**కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్**




**తేదీ 15/08/25 సామాన్యుడి అస్త్రం** కమలాపూర్ మండల బచ్చుల శ్రీకాంత్ ఈరోజు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ జాతీయ పతాకావిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా భారతావని స్వతంత్రం కోసం పోరాడిన మహాత్మ గాంధీ, జవహర్లాల్ నెహ్రూ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాట ఫలితాన్ని ఎన్ని తరాలైన మర్చిపోలేమని కొనియాడనైనది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ ,కెత్తె విజయేందర్, నిగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా, ఉరుసు తిరుపతి, చక్కిలం దయాకర్, మిల్కూరి శ్రీనివాస్, కిన్నెర కృష్ణమూర్తి, మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య ,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, విష్ణు దాసు వంశీధర్ రావు, పోడేటి బిక్షపతి, అబ్బర వేణి అనిల్, చిలువేరు రవీందర్ శనిగరం రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# 79 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాని ఎగరవేసిన పినపాక శాసనసభ్యుడు పాయం

**మణుగూరు, ఆగష్టు 15 సామాన్యుడి అస్త్రం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నందు79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని త్రివర్ణ జెండాను ఎగరవేసిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ప్రయాణం అపారమైన త్యాగం, ధైర్యం, ఐక్యతతో నిండిన మార్గంలో సాగింది. 1857లో మొదలైన సిపాయిల తిరుగుబాటు నుంచి క్విట్ ఇండియా ఉద్యమం వరకు స్వాతంత్ర్య సమరయోధులు, భారతీయ ప్రజలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినా సరే వారు వెనక్కి తగ్గలేదు. పరాయి పాలన నుండి తమను తాము రక్షించుకోవడానికి ఈ దేశాన్ని స్వేచ్ఛగా మార్చడానికి వారు ఎన్నో కష్టాలు పడ్డారు. త్యాగాలు చేశారు. మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎంతోమంది ధైర్యవంతుల కారణంగానే మనం ఈనాడు స్వేచ్ఛగా ఉన్నాము. భగత్ సింగ్, రాణీ రుద్రమదేవి, లక్ష్మీబాయి, సుభాష్ చంద్రబోస్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే ఎంతో మంది వీరులు తమ జీవితాలను మన దేశ కోసం అంకితం చేశారు. వారి సంకల్పమే మనకు స్ఫూర్తిని ఇస్తుంది. మన దేశం విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల కలిసిన భూమి మన భారత భూమి అని ఈ సందర్భంగా తెలియపరచారు. భారతదేశానికి ఎన్నో ఆర్థిక, రక్షణ, వ్యవసాయ, పారిశ్రామిక లాంటి మరెన్నో సంస్కారాలను అందుబాటులోకి తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియపరిచారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత 10 సంవత్సరాలుగా దొరల చేతలు దోపిడీకి గురిందని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేదవాడు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఎన్నో మంచి పథకాలు పేదవాడికి సన్నబియ్యం, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ( రైతు కూలీలకు), రైతు బీమా, రైతు రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు ఉచిత ప్రయాణం, పేదవాడి సొంత ఇంటి కళ, ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, భూ భారతి, 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇలా మరెన్నో పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలియపరిచి మరొకసారి అందరికీ79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్



అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, అసంఘటిత అనుబంధ సంఘాల నాయకులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ మినీ స్టేడియంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** వేడుకలకు ముఖ్య అతిధి గా హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జనగామ ధర్మకంచ మినీ స్టేడియం లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిధి గా హాజరై పతాకవిష్కరణం చేసారు, కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ అలాగే జనగామ డీసీపీ రాజమహేంద్రవర నాయక్, ఏ ఎస్ పి పండారి చేతన్ నితిన్ తదితరులు పాలలుగోన్నారు, ఈ సందర్బంగా ముఖ్య అతిధి జిల్లా అభివృద్ధి పై మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించడంతో పాటు జిల్లాలో జరిగే వివిధ కార్యాక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడంలో జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేసిందని తెలిపారు, గత సంవత్సరం ఆగష్టు 29న జిల్లాలో జరిగిన గవర్నర్ పర్యటన, ఈ సంవత్సరం మార్చి 16న స్టేషన్ ఘనపూర్లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి బాట కార్యాక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను భాద్యతాయుతంగా నిర్వహించి విజయవంతం చేసారన్నారు, జిల్లాలో వివిధ సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసేందుకు నిరంతరం సమీక్షలు, పర్యవేక్షణ చేస్తున్న జిల్లా కలెక్టర్ గారికి కు అదనపు జిల్లా కలెక్టర్లు కు శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం నిమగ్నమవుతున్న డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ కి అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీసులకు ఇతర పోలీస్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా తమ వంతు సహకారం అందిస్తున్న ప్రింట్ మరియు



ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

## కౌశిక్ రెడ్డి కళ్యాణ లక్ష్మి,, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**తేదీ 15/08/25 సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం** బచ్చుల శ్రీకాంత్ ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కల్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి



పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో వీణావంక



జమ్మికుంట ఐదు మొత్తం 13,01508 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 15,91,500 రూపాయల విలువ గల 63 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 79 స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా జెండాను ఎగరవేసిన మనోహర్ యాదవ్

**సిద్దిపేట జిల్లా గజ్వేల్** స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ.. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ.. 79 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తాలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తో కలిసి జాతీయ జెండాను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ప్రజలందరికీ



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లుట్ల గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్

**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ఈరోజు 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లుట్ల గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ అనంతరం వారు మాట్లాడుతూ ఈ రోజు మనం త్రివర్ణ పతాకాన్ని వందనం చేస్తూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటున్నాం. 78 ఏళ్ల క్రితం వచ్చిన స్వేచ్ఛ కేవలం ఒక గెలుపు కాదు అది మన గౌరవం, హక్కు, భవిష్యత్తు. మన రాజ్యాంగం మనకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను ఇచ్చింది.స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తితో మనందరం ముందుకు సాగాలి...అని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వంగ సతీష్ రామ్ నల్ల లక్ష్మయ్య దీకొండ నరేష్ ఉపేందర్ సాయి ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు మరియు పిల్లలు పాల్గొనడం జరిగింది



## ఎస్సై కు ప్రశంస పత్రం స్వీకరణ



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 15** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన ఎస్సై హరి శేఖర్ కు రామగుండం సీపీ చేతుల మీదు గా ప్రశంస పత్రాన్ని అందజేశారు గోదావరిఖని రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న హరి శేఖర్. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గుర్తింపు లభించింది స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చెందిన కార్యక్రమంలో రామగుండం సీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ తోటి సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రవేట్ ఎలక్ట్రిషన్

**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా ఎలక్ట్రిషన్ ప్లంబింగ్ యూనియన్ సభ్యులకు ఈరోజు యూనియన్ ఆఫీస్ లో అత్యంత వైభవంగా జరుపుకున్నారు ముఖ్యఅతిథిగా యూనియన్ ప్రెసిడెంట్ రంగు ప్రవీణ్



జాతీయ జెండా ను ఆవిష్కరించి గౌరవ వందనాలు సమర్పించారు. మరియు ప్రధాన కార్యదర్శి అబ్బాస్ మాట్లాడుతూ మన స్వాతంత్ర కోసం చేసిన త్యాగాలను గుర్తుచేసుకుందాం. మన దేశం పట్ల మన నిబద్ధతను మరొకసారి చాటుకుందాం. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు! తెలియజేశారు.కోశాధికారి మెడక శ్రీను, గౌరవ అధ్యక్షులు ఎండి చోటేమియ, గౌరవ సలహాదారులు ధరణి కోట రమేష్ మరియు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు...



79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ.. వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరం పునరంకితం కావాలని దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసినటువంటి వీరుల అడుగుజాడల్లో నడవాలని మరి త్యాగాలను గుర్తు చేసుకోవడం జరిగింది అనంతరం పట్టణ కేంద్రంలో గల 12. 15 వార్డుల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి జిల్లా నాయకులు కుడిక్యాల రాములు నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్ సిల్వర్ జనార్ధన్ పెండాల శ్రీనివాస్ మర్కంటి ఏగొండ కుమార్ కొన్నే రాజశేఖర్ భాస్కర్ రెడ్డి లక్ష్మారెడ్డి నరేష్ కృష్ణ గౌడ్ మహిళ నాయకురాళ్లు మేక ఉమా సుమతి మమత యువ నాయకులు వెంకటేష్ గౌడ్ ఢిల్లీ రాజు అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# మల్లాపూర్ పత్తిపాకలో దాతల సహకారం

**అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**సామాన్యుడి హస్తం న్యూస్** పెద్దపల్లి ధర్మారం ధర్మారం మండలంలోని దాతలు గంజాంగి జ్యోతి రవీందర్ గార్లు 9వేల రూపాయలు విలువైన 22 జతల స్పోర్ట్ డ్రస్సులను మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది,అలాగే పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. పలు దేశభక్తి గీతాల పైన విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రుల్ని, ప్రజాప్రతినిధులను, అధికారులను అబ్బురపరిచాయి .విద్యార్థుల ఉపన్యాసాలు, దేశభక్తి పాటలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆటస్థలం ఎగుడు దిగుడుగా ఉండి విద్యార్థులకు ఆటలు ఆడుకోవడానికి అనువుగా లేకపోయేసరికి పాఠశాల ఉపాధ్యాయులు తలా రెండువేల రూపాయల చొప్పున ఎనిమిదివేల రూపాయలతో మొరం ట్రిప్పులు తెప్పించి చదును చేయించగా ప్రస్తుతం పాఠశాల ఆటస్థలం విద్యార్థులకు ఆడుకోవడానికి అనువుగా మారింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటలపోటీలు



నిర్వహించగా గ్రామ మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి నాలుగువేల రూపాయల విలువైన ప్రైజ్ లను అందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు బహుమతులను అతిథులనుండి అందుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గతంలో కంటే రెట్టింపు అయ్యి నూతనంగా 50 అడ్మిషనన్స్ తో మొత్తం 92 మంది విద్యార్థులు కావటం పట్ల అతిథులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, గ్రామ పంచాయితీ కార్యదర్శి తాళ్ళ కిరణ్,సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు బద్ధం రవీందర్ రెడ్డి, ఎదుల్ల



అంజయ్య, గూడూరి లక్ష్మణ్, ఎం.వెంకటేశ్వర్ రావు, బద్దం గంగారెడ్డి, కోల శ్రీనివాస్, బద్దం మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి,రాంబాబు,జిల్లాల రాజు, పూసాల మల్లేశం, సదువ కాంతయ్య, నోముల శ్రీనివాస్ రెడ్డి, కాంపెల్లి కొమురయ్య, బంగుటపు కొమురయ్య, ఎదుల్ల అనిల్ పాఠశాల ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల శారదా, సిరిపురం సునిల్, చెక్కపల్లి అరుణశ్రీ, అంగన్వాడి టీచర్లు వినోద, వరలక్ష్మి, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# దళిత ద్రోహి నర్సారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులతో పాటు దళిత మహిళ, ప్రజా సంఘాల డిమాండ్**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ కు మద్దతుగా సిద్దిపేట పట్టణంలో భారీ ర్యాలీ**

**సిద్దిపేట డిసిసి కార్యాలయంలో జెండా ఎగరవేయడానికి వచ్చిన నర్సారెడ్డిని తరిమి కొట్టిన మహిళలు,**

**ప్రాణభయంతో పారిపోయిన నర్సారెడ్డిలి**

**అంబేద్కర్ చౌరస్తాలో నర్సారెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**సిద్దిపేట జిల్లా కేంద్రాన్ని అట్టుడికించిన మహిళలు**

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ పై ఈ నెల 3 తారీకు నాడు జరిగిన దాడికి నిరసనగా ఈరోజు సిద్దిపేటలోని డిసిసి కార్యాలయంలో జెండా ఎగరవేయడానికి వచ్చిన అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి కారును కాంగ్రెస్ పార్టీ సెల్ నాయకులు, మహిళలు, దళిత



ప్రజాసంఘాల నాయకులు అడ్డుకోగా ప్రాణభయంతో నర్సారెడ్డి పరుగులు తీశారు. అనంతరం సిద్దిపేటలోని గోల్డెన్ బేకరీ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు విజయ్ కుమార్ కు మ్దద్దతుగా సుమారు రెండువందల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. నర్సారెడ్డి డౌన్ డౌన్, విజయ్ కుమార్ జిందాబాద్ అని స్లొగన్స్ ఇచ్చారు. నర్సారెడ్డి వెంటనే అరెస్ట్ చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వక్తలు డిమాండ్ చేసారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి దళితులు దూరం అయ్యే ప్రందం ఉందని వారు హెచ్చరించారు. నర్సారెడ్డి పై



కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని దానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కంగ్రెస్ పార్టీ సెల్ జిల్లా ఉపధ్యక్షులు నరహరి, పుట్ల యేసు, బీడీసఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బెట ఆనంద్, సెల్ జిల్లా కన్వీనర్లు రాజేష్, పుట్ల ప్రసాద్, జిల్లా కార్యదర్శి భాను,లక్ష్మి, అంజలి, యాదవ్వ, ప్రమీల, బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జెండా ఆవిష్కరించిన ఐక్యత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూన చిన్నారావు**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ ఆశ్వారావుపేట ఆగష్టు 15/08/2025** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో ఐక్యత ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూన చిన్నారావు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని నేటితరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని.ఆనాటి పోరాట యోధుల త్యాగ ఫలితంతో మనం స్వేఛను అను భవిస్తున్నామనిఅన్నారు.నేటి తరానికి వారిత్యాగాలను వివరించాలన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో అందరూభాగస్వామ్యులు కావాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ప్రెస్ క్లబ్ కార్యదర్శి పామర్తి మధు. కోశాధికారి చిన్నంశెట్టి వెంకట నాగబాబు. ఉపాధ్యక్షులు కే ఉదయ్ కుమార్.



దాది చంటి. సహాయ కార్యదర్శులు మడకం వెంకన్న బాబు. మద్దు రవికుమార్. కార్యవర్గ సభ్యులు. తలగాని మధు ప్రశాంత్. నార్లపాటి సోమేష్. గోళ్ళ నవీన్ కుమార్. తోకల రాంబాబు.అల్లాడి మదన్ మోహన్. దొంగ వెంకట్. తొర్లపాటి సాంబశివరావు ఆకుల శ్రీను. తదితరులు పాల్గొన్నారు,

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**జి. జె. సి. జనగాం ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి**

**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** పంజరంలోని పక్షికే ఎగరడంలోని ఆనందం అర్థం అవుతుంది బోనులోని జింకకే పరుగు విలువ తెలుస్తుంది ఒడ్డునపడిన చేపకే పరాధీనతలోని హింస అవగాహనకు వస్తుంది..మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ .. అయాచితం కాదు, యాదృచ్ఛికంగానూ రాలేదు.. పోరాటాల ఫలితమిది.. త్యాగాలవరమిదిజి మన దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ, ఐకమత్యం, సోదరభావం, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుదాం. భవిష్యత్తు తరాల కోసం మన దేశాన్ని మరింత బలంగా సుసంపన్నంగాతీర్చిదిద్దుదాం. సార్వభౌమాధికార ,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర లక్ష్యాల అందటమే నిజమైన స్వతంత్రం అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు నాముని పావని కుమారి,




ప్రిన్సిపాల్ జి. జె. సి, జనగామ

## కానిస్టేబుల్ కు ప్రశంసపత్రం స్వీకరణ



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 15** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన కానిస్టేబుల్ శివ కుమార్ కు రామగుండం నియోజవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చేతుల మీద ప్రశంస పత్రాన్ని అందజేశారు. మంథని మండలంలోని పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుగాను గుర్తింపు లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి, పోలీస్ అధికారుల చేతుల మీదుగా శివకుమార్ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంథని ఎస్సై సిఐ, తోటి కానిస్టేబులు ప్రత్యేకంగా అభినందించారు

## స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తిని కొనసాగిద్దాం

**లౌకికవాద ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం**

**సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**



భారతదేశ స్వతంత్రం కోసం కుల మత ప్రాంతాలకతీతంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పై ఉద్యమించి, సర్వస్వం త్యాగం చేసి ప్రాణాలర్పించిన అమరులను స్మరించుకొని వారి స్ఫూర్తితో దేశంలో ఉన్నటువంటి దోపిడీ, సామాజిక అణిచివేత, అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో రైతులు కార్మికులు విద్యార్థులు దేశవ్యాప్తంగా సమ్మెలు హార్థళ్ళు నిర్వహించడం జరిగిందని, భిన్న భాషలు మతాలు సాంప్రదాయాలు కలిగిన దేశ ప్రజలు జాతి ఐక్యత కోసం నిలబడ్డారని అన్నారు. నేడు జాతీయవాదం పేరిట తిండి,బట్ట,మాట పేరుతో ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ అధికారం కోసం విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. దేశంలో లౌకికవాదం సామ్యవాదం ప్రజాస్వామ్యం రాజ్యాంగం రక్షణ కోసం స్వాతంత్ర్యదినోత్సవం స్ఫూర్తిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మదీనా ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు కాజా పాషా సాదక్ రాజు ఎల్లం నషీర్ హాజీ అశోక్ రహీం తదితరులు పాల్గొన్నారు.ద

## మూడోసారి ఉత్తమ భూసర్వేయర్ అవార్డు గ్రహీత



**సామాన్యుడి అస్త్రం న్యూస్ ఆశ్వారావుపేట ఆగష్టు 15/08/2025** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తహసీల్దార్ కార్యాలయంలో విధులు చేపడుతున్న భూ సర్వేయర్ నాగరాజుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో.ఉత్తమ భూసర్వేయర్‌గా గుర్తింపు పొందిన అశ్వారావుపేట సర్వేయర్ నాగరాజుకి. జిల్లా కలెక్టర్. జితేష్ వి పాటిల్.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు.ఉన్నతాధికారుల చేత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. మాట్లాడుతూ ఇది వరుసగా మూడో సంవత్సరం ఈ అవార్డును అందుకోవడం గర్వకారణం అని ప్రభుత్వ అధికారులు ఎవరైనా సరే మంచి పేరు ప్రఖ్యాతలు పెంచుకోవాలని. ముందు ముందు ఇలాంటి అవార్డులు అందుకోవాలని అభినందనలు తెలియజేశారు,

## జనగామ జిల్లా కేంద్రంలోని వరలక్ష్మి టిఫిన్ సెంటర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి



**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని హన్మకొండ రోడ్డులోని ఉన్న వరలక్ష్మి టిఫిన్ సెంటర్ లో తాంద్ర అఖిల్ అనే వ్యక్తి 15-08-25 ఉదయం 10గంటలకు ఊతప్పం ఆర్డర్ చేసి తింటున్న తరుణంలో సాంబారులో లైటు పురుగు రావడంతో అడుగగా హెూటల్ యజమాని పురుగును చేతితో తీసి నలిపి పడేశాడు వెంటనే జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కి చరవాణిలో సంప్రదించగా తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని చూసి రాత పూర్వకంగా కంప్లైంట్ రాశిస్తే తదుపరి విచారణ చేస్తా తగిన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్ పాలకుర్తి నియోజకవర్గంలో ఇంచార్జి మబ్బు ఉదయ్ అర్జున్ భాస్కర్ శేఖర్ తరుతరులు పాల్గొన్నారు

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

శనివారం 16
ఆగస్టు 2025



# చిక్కుడుగుంట బీటీపీస్ మెయిన్ గేట్ సమీపంలో గోండు అమరవీరుడు కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్ఠ

**పంచాయితీ రాజ్ మంత్రి సీతక్క, పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు హాజరు.**

**మణుగూరు, ఆగష్టు 15 సామాన్యుడి అస్త్రం:** భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు మండలం, చిక్కుడుగుంట గ్రామం,బీటీపీస్ మెయిన్ గేట్ సమీపంలో గోండు అమరవీరుడు కొమరం భీం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసంగిస్తూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని సీతక్క అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, చిక్కుడు గుంట గ్రామం బీటీపీస్ మెయిన్ గేట్ సమీపంలో కొమరం భీమ్ విగ్రహాన్ని సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశు వుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని తెలిపిన పంచాయతీరాజ్ మంత్రి సీతక్క. పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్(భూమి,అడవి,నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. ఆదిలాబాద్ అడవుల్లో భీం పోరాటం జరిగి నేటికి డబ్బై రెండు ఏళ్లు పూర్తి కావస్తున్నదని తెలిపారు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్లు, తిరుగుబాటు చేశారన్నారు. ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడనరని గొప్ప యోధుడని ప్రశంసించారు. ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్. స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క. భీం పోరాట పంథానే చివరకు సరైన మార్గమని, తన జాతి ప్రజలను విముక్తి చేస్తుందని అక్షరాల నమ్మిన ఆదివాసీ పోరాట యోధుడు. ఆదిలాబాద్ అడవుల్లో భీం పోరాటం జరిగి నేటికి డబ్బై రెండు ఏళ్లు పూర్తి కావస్తున్నది అని ఈ యొక్క విగ్రహ ఆవిష్కరణ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఈ కార్యక్రమం ఉండబోతుందని సంతోషం వ్యక్తపరిచిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో ఆదివాసి నాయకులు,తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షుడు రమణ లక్ష్మయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, మాజీ శాసనసభ్యుడు చందా లింగయ్య, చందా సంతోష్, వట్టంనారాయణ, వాసం రామకృష్ణ, వరస శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ విజయ్ గాంధీ, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇగ్బాల్ హుస్సేన్, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిషాల రామనాథం, ఆవుల సర్వేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, అశ్వాపురం మండల నాయకులు గాదె కేశవ రెడ్డి, మండలం ముఖ్య నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అణువణువునా విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. మండపేట నియోజకవర్గం. విద్యార్థులు తమలో అణువణువునా దేశభక్తిని పెంపొందించుకోవాలని మండపేట టౌన్ ఎస్.ఐ ఎన్.రాము అన్నారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక విద్యార్థులతో కలిసి ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నప్పటి నుండే దేశ ప్రజాస్వామ్య విధానాలు పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని చట్టాలను గౌరవించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ టి.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుళ్ళు కాంతారావు, రాజబాబు, రైటర్ గంగరాజు, కానిస్టేబుళ్లు మహేష్, సత్యనారాయణ, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విజయ్ కుమార్

**ప్రశంసా పత్రాన్ని పొందిన షాద్ నగర్ సిఐ విజయకుమార్**

**అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** 2024 - 25 సంవత్సరానికి గాను ప్రతిభావంతమైన సేవల ద్వారా విశిష్ట సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ కు ఉత్తమ పుశంసా పత్రం లభించింది. శుక్రవారం జరిగిన పంద్రాగస్టు స్వాతంత్ర వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన అభినందన సభా కార్యక్రమంలో ఉత్తమ ప్రశంసాపత్రాన్ని పొందారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తదితరుల చేతుల మీదుగా షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్ కు ఉత్తమ ప్రశంసా పత్రం లభించింది. పోలీసు శాఖలో మెరుగైన సేవలు అందించిన నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించి ఉత్తమ సేవలకు గాను ప్రభుత్వం చేత ఈ ప్రశంస పత్రాన్ని పొందారు. 2007 బ్యాచ్ కు చెందిన సిఐ విజయ్ కుమార్ రాయదుర్గం, శంషాబాద్ ఆర్.జి.ఐ పోలీస్ స్టేషన్లో సేవలు అందించారు. స్పెషల్ బ్రాంచ్, సిసిఎస్ విభాగాలలో ఆయన సేవలు అందించారు. ప్రస్తుతం షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. అనేక మిస్టరీ కేసులలో పురోగతి లభించేలా సేవలు అందించారు. చోరీలు, చైన్ స్నాచింగ్, వైట్ కాలర్ నేరాలు, శాంతిభద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషిస్తున్నారు. సైబరాబాద్ కమిషనర్ తదితర అధికారుల సిఫారసు మేరకు ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు, తన తోటి సిబ్బందికి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..



# షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..





**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్..**

**జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించిన పోలీసులు..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాను పట్టణ సిఐ విజయ్ కుమార్ ఎగురవేశారు. అంతకుముందు ఏసిపి కార్యాలయంలో ఏసిపి లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు. త్రివర్ణ పథకానికి పోలీసు అధికారులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగానే దేశానికి స్వతంత్రం వచ్చిందని వివరించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. దేశ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధులను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహనీయుల ఆశాల అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సీఐ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరించారు. అక్కడినుండి షాద్ నగర్ కోర్టు సముదాయంలో జాతీయ జెండాను ఎగుర వేసేందుకు పోలీస్ ఉన్నతాధికారులు హాజరై త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు...

## జనగామ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ ప్రధానం



**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ అందించగా 20 సంవత్సరాల నుండి జనగామ మున్సిపాలిటీ మెప్మా డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో మున్సిపల్ మెప్మా సిఓ షాహిన్ సుల్తానా కి జనగామ కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ ( ఉత్తమఉద్యోగి ) అవార్డు తీసుకోవడం జరిగింది మా యొక్క పనిని గుర్తించి అవార్డు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని షాహిన్ సుల్తానా అన్నారు

**జనగామ,ఆగస్టు 15 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

79వ స్వాంతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ జెండాకు వందనం చేస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు మద్దెల కార్తిక్



## ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఎస్సై నరసింహారావు




**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక: డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా కంభం ఎస్సై నరసింహారావు ఉత్తమ పురస్కారాన్ని జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా అందుకున్నారు. శుక్రవారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించిన అధికారులకు జిల్లా ఎస్పీ దామోదర్ ఉత్తమ పురస్కారాలు అందజేశారు.ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఎస్సై నరసింహారావు కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## త్రివర్ణ పతాకం లైటింగ్ ను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరియు ఇతర పెద్దలు

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రావులపాలెం సెంటర్లో ఏర్పాటుచేసిన త్రివర్ణ పతాకం లైటింగ్**

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. రావులపాలెం. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద దినోత్సవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం రావులపాలెం సెంటర్లో గల మెయిన్ లైటింగ్ పోల్ కు త్రివర్ణ పతాకం లైటింగ్ ను రావులపాలెం గ్రామపంచాయతీ తరపున ఏర్పాటు చేశారు. ఆ త్రివర్ణ పతాకం లైటింగ్ ను జగ్గిరెడ్డి తో పాటు రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి , ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి , మండల కన్వీనర్ బొక్కా కరుణాకరం , ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## షేక్ ఇబ్రహీం కు బెస్ట్ ఫైర్ ఫైటర్ అవార్డు

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. మండపేట నియోజకవర్గం. మండపేట కు చెందిన షేక్ ఇబ్రహీం కు బెస్ట్ ఫైర్ ఫైటర్ అవార్డు దక్కింది. రామచంద్రపురం విపత్తుల స్పందన అగ్నిమాపక శాఖ లో డ్రైవర్ ఆపరేటర్ గా పని చేస్తున్న ఇబ్రహీం కు విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలకు గానూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆ శాఖ అగ్నిమాపక అధికారి కె. వెంకట రెడ్డి చిరు సన్మానం నిర్వహించి జ్ఞాపికను అందజేశారు. ఇదే అంకిత భావంతో పని చేస్తూ భవిష్యత్ లోనూ ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఐవి సుబ్రహ్మణ్యం, రాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# షాద్ నగర్ పెన్షనర్ భవనం సాక్షిగా జాతీయ జెండాకు అవమానం...




**తాడు తారుమారయ్యింది జెండా తలకిందులు అయింది...**

**తాజా మాజీ ఎమ్మెల్యేల సమక్షంలో 60 ఏళ్ల అనుభవం ఎలాంటిదో తేట తెల్లమైంది..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశమంతా జరుపుతున్న వేల షాద్నగర్ నియోజకవర్గం లోను మేము సైతం అంటూ పెన్షనర్ భవనం సాక్షిగా ఎమ్మెల్యే సమక్షంలో జెండా పండుగను సంబరంగా జరిపేందుకు సిద్ధమయ్యారు.. అందరి సమక్షంలోనే ఆత్రాతల నడుమ తలకిందులుగా పైకెక్కించిన జెండాను అక్కడి పరిస్థితులు నేర్పిన పాఠంతో అర్ధాంతరంగా తిరిగి యధా స్థానానికి దించేస్తూ అక్కడున్న వారిని నిచ్చేస్టులుగా మలచిన ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం పెన్షనర్ భవనం లో వెలుగు చూసింది... వివరాల్లోకి వెళితే షాద్నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో ప్రతి సంవత్సరం మాదిరిగానే రిటైర్డ్ ఎంప్లాయిస్ జెండా పండుగను స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా జరుపుకోవాలని సర్వం సిద్ధం చేశారు.. పట్టణంలో వివిధ చోట్ల జండా కార్యక్రమాలు ముగించుకొని పెన్షనర్ భవన్ కు చేరుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి భీష్మ కృష్ణయ్య సమక్షంలో కొబ్బరికాయలు కొట్టించారు.. అనంతరం అక్కడున్న వారి ప్రోత్బలంతో పెద్దాయన రామారావు మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాలనుకున్నారు. తీరా సీన్ కట్ చేస్తే ముడుపుల కట్టిన జెండా కాస్త ఆదిలోనే ఓపెన్ అయింది. అయ్యిందేదో అయ్యింది జెండా ఉప్పు కట్టిన తాడును పైకి లాగుతూ ఎగురవేయాలని అక్కడ ఉన్న వారి చేసిన సూచనలతో కన్ఫ్యూజన్లో పడ్డ పెద్దాయన పైకి లాగి లాగాల్సిన తాడును తారుమారు చేయడంతో జెండా కాస్త తలకిందులుగా గమ్యస్థానం వైపు ప్రయాణించి పరిస్థితుల ప్రభావంతో తిరిగి యధా స్థానానికి చేరుకొని అక్కడున్న వారిని పెద్ద పరీషానే చేసింది...

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి**

**సామాన్యుడి అస్త్రం: కోనరావుపేట** కోనరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామ గ్రామాన శుక్రవారం 79 వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనగ నిర్వహించారు పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి గారు జాతీయ జెండాను ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ కి విచ్చేసిన స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేసారు. ఈ సందర్బంగా ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యంకోసం కృషి చేసిన ఎంతో మంది మహానీయుల సేవలను గుర్తుచేసారు. మహాత్ములు కళలు కన్న ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే అందుకు శాంతి భద్రతలదే మొదటి ప్రాధాన్యతమని, ఇందు కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు సంసిద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమం తదుపరి జిల్లా పోలీస్ కార్యాలయంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ నేతృత్వంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరించినందుకు ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి, విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కానిస్టేబుల్ జగన్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో..**

**ముఖ్య అతిథితులుగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి..**

**గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, సి.వీరేష్..**

**అటెండర్ శంకర్ కు సైకిల్ బహుకరణ..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో గ్రేట్ వన్ శాఖ గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు నేలకొరిగి, తమ ప్రాణాలను తృచ్ఛ ప్రాయంగా వదిలిపెట్టి, మనందరికీ స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన ఈ శుభదినమే మన స్వాతంత్ర దినోత్సవం. దేశమంతటా ఘనంగా జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల శుభ తరుణంలో షాద్ నగర్ గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయ కార్యాలయంలో జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు.. 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు, మూడు రంగుల జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ టెంకాయ కొట్టి, గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డిని జెండా ఎగరేయమని ఆదేశించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి తో పాటు పట్టణ పుర ప్రముకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,వీరేశం, ప్రధాన కార్యదర్శి క్యూసెట్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జూపల్లి చంద్రశేఖర్ ఆర్గనైజర్ అల్వాల దర్శన్ గౌడ్ జెయింట్ ట్రెజరర్ కత్తి



చంద్రశేఖరప్ప డైరెక్టర్స్ శ్రీకాంత్, అక్రమ్, ఫయాజ్ రాజేష్ తూం కృష్ణారెడ్డి చీపిరి శివరాములు యాదవ్, ఆలోనపల్లి రాజు గౌడ్, జట్టు అనిల్ కుమార్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయం లో అటెండర్ గా పనిచేస్తున్న శంకరకు సైకిల్ ను కమిటీ సభ్యులు బహుకరించారు...

# షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య కు జన్మదిన శుభాకాంక్షలు..

**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** కొంకళ్ల చెన్నయ్య, అదేదో మహేష్ బాబు సినిమాలోని పేరు కాదు ఇది ఒక బ్రాండ్ అన్నట్టుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా గుర్తింపు తెచ్చుకొని, చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ పలకరిస్తూ, అందరినీ అన్నా తమ్మి అంటూ ఆప్యాయంగా పలకరించే కొంకళ్ళ చెన్నయ్య జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు కొంకళ్ళ చెన్నయ్యను శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య తో కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కార్యక్రమానికి ముందుండి పట్టణ అధ్యక్ష హోదాలో అందరూ కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను దిగ్విజయం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సంక్షేమ ఫలాలను ప్రజలకు పూర్తిగా అందేటట్లు అన్ని రకాలుగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య నిండు నూరేళ్లు మరిన్ని పుట్టినరోజు పండుగలు ఒక వేడుకల్లాగా జరుపుకోవాలని, మరింత ఉన్నత పదవులు



ఆశించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కొంకళ్ల చెన్నయ్య కు ప్రత్యేక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు...

## కొత్తపేట సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. కొత్తపేట నియోజక వర్గం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం, కొత్తపేట గ్రామంలో సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం నందు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి హాస్టల్లో ఉన్న విద్యార్థులకు ఆపిల్ పండ్లు, డ్రింక్స్ మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## (ఉత్తమ అవార్డు అందుకున్న రాచర్ల ఎంపీడీఓ సూర వెంకటరామిరెడ్డి)



**( సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక:** డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ ) 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మరియు సచివాలయం వ్యవస్థ మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న ప్రకాశం జిల్లా,రాచర్ల మండల ఎంపీడీఓ సూరా వెంకట రామిరెడ్డి.

## ఘనంగా 79 స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**దేవీపట్నం మండలం.** మండలంలో దావనపల్లి ఆశ్రమ పాఠశాల లో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం చంద్రకళ మాట్లాడుతు బ్రిటిష్ వాళ్ళతో ఎంతో కష్టపడి పోరాడి మనవాళ్లు స్వతంత్రం తేవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మన భారతదేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రకళ. వార్డెన్ బేబీ రోహిణి . స్కూల్ చైర్మన్ దోమెట్టి శ్రీనివాస్. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివ రామ కృష్ణ. తుర్రం తమన్న దొర.పండ లక్ష్మీ. విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు




## షాద్ నగర్ డివిజన్ లో జాతీయ పతాకావిష్కరణ

**పతాకావిష్కరణ గావించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** షాద్నగర్ డివిజన్ ఆఫీసులో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి జాతీయ పతాకావిష్కరణ గావించారు. స్వాతంత్ర దినోత్సవం గురించి డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ స్టాఫ్ కి మరియు పి.పి.యూనిట్ స్టాప్ కి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ జగదీష్, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు , హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్లు అమృత, సువర్ణ ఏఎన్ఎంలు సువర్ణ, పి.పి యూనిట్ స్టాఫ్ నర్స్ వినీత, ఏఎన్ఎంలు సుందరి, స్వప్న మరియు ఆపీస్ స్టాఫ్ గౌస్, రవికుమార్, లింగం మరియు ఆశాలు పాల్గొన్నారు...



## దేశ భక్తి అంటే ఏమిటో చూయించిన పూజారి మహదేవ్ (భాను)

**శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు. ఆ పరమేశ్వరుడి అనుగ్రహం సంకల్పం తోనే పూజ పూజారి మహాదేవ్ (భాను)**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** 79 వ స్వాత్రంత దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ పండితులు మహదేవ్ (భాను) పూజారి కిషన్ నగర్ గ్రామంలో నెలకొన్న శివాలయంలో శివునికి అభిషేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి శివ లింగానికి జాతీయ పతాకంతో అలంకరించి తన దేశ భక్తిని చాటుకున్నారు.. దేవుడ్ని దేశ జాతీయ జెండా తో అలంకరించి దేశం ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు చేయటం అక్కడి భక్తులను అభుర పరిచింది. ఈ సందర్భంగా మహదేవ్ (భాను) మాట్లాడుతూ భారతీయులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ, శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అని ఆ పరమేశ్వరుడి అనుగ్రహం సంకల్పం తోనే పూజ చేసాను అన్నారు. దేశంలో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, ఆ లయకారుడు అయిన శివుడ్ని వేడుకున్నాను అన్నారు...



# “తేజస్వినీ” సమర్థతకు ఉత్తమ గుర్తింపు

**ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా తేజస్విని**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఎలికట్ట గ్రామ పంచాయతీ కార్యదర్శికి పురస్కారం**

**తేజస్విని సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఉండాలంటే, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అన్ని విషయాలలో సమర్థవంతంగా పనిచేయాలి. గ్రామ పంచాయతీ అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలి. సర్పంచ్ కి సహాయకులుగా ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉండాలి.. చేసే పనిలో సమర్థత కనబర్చుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ పంచాయతీ కార్యదర్శి తేజస్వినికి ప్రభుత్వ ఉత్తమ పురస్కారం లభించింది. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రభుత్వ సిబ్బందికి అందజేసే పురస్కారంలో భాగంగా ఎలికట్ట గ్రామ కార్యదర్శి తేజస్విని ఎంపికయ్యారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, డిపిఓ సురేష్ మోహన్ తదితరుల చేతిలో మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రభుత్వ సేవలు అందించిన పంచాయతీ కార్యదర్శి తేజస్వినికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రశంస పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తేజస్విని అందిస్తున్న ప్రభుత్వ సేవల గురించి అక్కడే జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వివరించారు. ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ సేవలను అందజేస్తారని ఎమ్మెల్యే కూడా వేదికపైనే ప్రశంసించడం విశేషం. ప్రభుత్వం అందించిన ఈ ఉత్తమ పురస్కారం తన జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనని కార్యదర్శి తేజస్విని మీడియాకు తెలిపారు. ఇదిలా ఉండగా.. పంచాయతీ కార్యాలయ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, మరియు ఇతర పరిపాలనా పనులను పర్యవేక్షించడం, ఆర్థిక విధులలో భాగంగా పంచాయతీ బడ్జెట్ తయారీ, ఆదాయం, వ్యయం మరియు ఇతర ఆర్థిక లావాదేవీలను నిర్వహించడం. అభివృద్ధి మరియు సంక్షేమ విధులలో గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం.పారిశుద్ధ్యం మరియు ఆరోగ్య విధులలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించడం,



అంటువ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవడం, పౌరుల సేవల విభాగంలో జనన, మరణాల నమోదు, ఇతర పౌర సేవలను అందించడం సమాచార సేకరణ మరియు ప్రసారం, గ్రామ పంచాయతీకి సంబంధించిన సమాచారాన్ని సేకరించి, ప్రజలకు తెలియజేయడం లాంటి ఇంకా అనేక కార్యక్రమాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర వేడుకల్లో ఉత్తమ ప్రశంసను అందజేస్తారు..

# కరీంనగర్ జిల్లా లో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు








**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** కరీంనగర్ జిల్లా కలెక్టర్ .స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బధిర విద్యార్థులతో కలిసి సైగల భాషలో (సైన్ లాంగ్వేజ్ )జాతీయ గీతాన్ని ఆలపించారు. దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాలోని అధికారులకు సైన్ లాంగ్వేజీ బేసిక్స్ పై కలెక్టర్ శిక్షణ ఇప్పించారు. ఏడు రోజుల శిక్షణలో అధికారులు సైన్ లాంగ్వేజిలో బేసిక్స్ నేర్చుకున్నారు. తద్వారా బధిరుల విన్నపాలు సులభంగా అర్థం చేసుకొని వారి సమస్య పరిష్కరించాలన్నది ఈ శిక్షణ ఉద్దేశం. ఇందులో భాగంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు, బధిరులు ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి సైన్ లాంగ్వేజి లో జాతీయగీతం ఆలపించారు. హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ..”79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి , ఎమ్మెల్యే క్యాంప్ కార్యక్రమంలో లో జెండా ఆవిష్కరించి అందరికి శుభాకాంక్షలు తెలియజేయసారు .అనంతరం విద్యార్థులకు నోటు బుక్స్, అందించారు... జమ్మికుంట తహసీల్దార్ జమ్మికుంట మండల తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని తహసీల్దార్ వెంకటరెడ్డి ఘనంగా ఎగురవేశారు. సాయి మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో వేడుకలు . సాయి మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు .. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ పాఠశాల గుర్తింపు కోసం ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు తో పాటు కలిసి చేసిన కృషిని గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురైయ్యారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ ,మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ ,నాయకులు దుర్గాప్రసాద్,పర్లపల్లి రమేశ్,మంద రాజేశ్,మొగిలి,పాటశాల ఉపాధ్యాయులు ,విధ్యార్థులు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు... జమ్మికుంట వడ్డెర సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 16 వ వార్డ్ లో 79వ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వడ్డెర సంఘం నాయకుడు పల్లపు తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాని ఎగరవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు సమ్మిరాజు, పల్లపు రవి,పల్లపు చిన్న వెంకటయ్య, ధ్యరంగుల నర్సయ్య, పల్లపు ప్రసాద్,పల్లపు సాంబశివ, పల్లప్ కుమార్, ఆలకుంట రాజు, పల్లపు రాజశేఖర్, వల్లెపు సాలయ్య, పల్లపు శ్రీధర్, పల్లపు మహేష్, పల్లపు తిరుపతి, ధ్యరంగుల కృష్ణ,పల్లపు సతీష్, పల్లపు రాకేష్, పల్లపు ఈశ్వర్, గండికోట పెద్ద సమ్మయ్య, పల్లపు కుమార్, ఆలకుంట ఉపుల్లయ్య, గండికోట నవీన్,గండికోట సాంబరాజు, పల్లపు గోపి, గుజికారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. వికలాంగుల సంక్షేమ సేవ సంగం ఆధ్వర్యంలో. 79 వ స్వాత్రంత్ర దినోత్సవమును జమ్మికుంట వికలాంగుల సంక్షేమ సేవ సంగం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది అధ్యక్షులు శనిగరపు రమేష్ ఆవిష్కరించడం జరిగింది ఈయొక్క కార్యక్రమానికి సంఘము కోశాధికారి ముత్యాల రంగయ్య కార్యవర్గ సభ్యులు వనపర్తి సాంబయ్య బండి రవి బండి సాహిత్ వి శోభ ఆడెపు గణేష్ శరత్ దేవేంద్ర చారీ సుధాకర్ ఇల్లందుకుంట అధ్యక్షులు చేరాల వైకుంఠం తదితరులు పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు . డి వీ 107ఏ వాసవి క్లబ్ జమ్మికుంట వారు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక జమ్మికుంట అంబేద్కర్ చౌక్ లో గల వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ షాపు వద్ద జెండా వందన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షులు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు మరియు ఆర్సీ అయిత రమాదేవి జిల్లా ఆఫీసర్స్ గంప సురేందర్ వ్యాంసాని రమేష్ రావికంటి మధుబాబు రావి కంటి నీలకంఠం గందె ప్రవీణ్ కుమార్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్. వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. జమ్మికుంట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో . జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో ఉన్న యువజన కాంగ్రెస్ మండల కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోబీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓదెలు, రాజ కొమురయ్య, పొనగంటి కుమార్, మల్లయ్య, సదానందం, చారి, పొన్నగంటి రాజు, సంపత్ యాదవ్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, కార్యదర్శులు వెంకటేష్, యేబిషి అజయ్, సూర్య, జావిద్, గణేష్, భాను, వంశీ, పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంట రురల్ పోలీస్ స్టేషన్ లో వేడుకలు 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరవ జమ్మికుంట రూరల్ సీఐ కె లక్ష్మీనారాయణ వీణవంక మరియు ఇల్లంతకుంట మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రురల్ సీఐ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధించి ఈరోజు మనమందరం కూడా సంతోషంగా ఉండగలుగుతున్నామని చెప్పారు, అదే విధంగా ప్రతి ఒక్కరు కూడా తమ వంతుగా సమాజం యెడల బాధ్యతతో మెలగాలని, ఎటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని కోరారు. జమ్మికుంట బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగా కొలకాని రాజు బిజెపి పార్టీ ఆఫీసు ముందు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ పంపిణీ చేశారు, ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, కైలాసకొటి గణేష్, రమారెడ్డి, అప్పం మధు, పల్లపు రవి, మోతె స్వామి, బచ్చు శివన్న, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, బల్సుకూరి రాజేష్, రాము, ఆకుల పోచయ్య, కొలకాని అరవింద్, యాంసాని సమ్మయ్య, విజిగిరి రవిందర్, తాటికంటి మల్లేష్, నాగపురి విజయ్, మాదరి శంకర్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ఎందరో యోధుల త్యాగాల పోరాటాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం.. అమరులకు నివాళులు అర్పించిన పోలాడి రామారావు .ఎందరో యోధుల త్యాగాల పోరాటాల ఫలితంగా బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాల నుంచి భారతదేశానికి విముక్తి లభించి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని దేశ భక్తిని ప్రతి ఒక్కరం చాటాలని సీనియర్ సిటిజన్ రైతు ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో . జాతీయ జెండా ఆవిష్కరించిన,దేవస్థానంచైర్మన్ ఇంగిలే రామారావు..అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం, 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తితో మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, గోపాల్, కిషన్ రెడ్డి,రామ్ రెడ్డి,రాజేందర్, నారాయణ రెడ్డి, నగేష్, ఆలయ అధికారులు మోహన్,సురేందర్, మల్లారెడ్డి తోపాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చెర్మన్ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాత మార్కెట్ మరియు కాటన్ మార్కెట్ లలో జెండాను ఆవిష్కరించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఈ కార్యక్రమంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం గ్రేడు 2 సెక్రటరీ రాజా అర్తి దారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు గౌరవ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి ఎగ్గేటి సదానందం గడ్డం దీక్షిత్ రషీద్ పాషా నల్లగోని సతీష్ శ్రీనివాస్ గౌడ్ కందాల తిరుపతి దొడ్డే శ్యామ్ రాజేశ్వర్ రావు మాదాసి సునీల్ మనపాటి సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఆకనపల్లి భద్రయ్య మేక మల్ల అశోక్ రాచపల్లి రాజ్ కుమార్ మహమ్మద్ సంధాని వెంకటేష్ వ్యాపారులు హమాలీలు దాడువాయిలు తదితరులు పాల్గొన్నారు. అర్థిదారుల సంఘం అధ్యక్షులు , దాడ్వాయి సంఘం అధ్యక్షుడు ,హమాలీ సంఘం అధ్యక్షుడు ,ఎర్రవెల్లి రాజేశ్వరరావు ఈ మూడు సంఘాల జెండాలను ఎగరవేసి స్వీట్లు పండ్లను పంచి ఉత్సాహంగా పండుగను జరుపుకోవడం జరిగింది .

## అవార్డు అందుకున్న కమలాపూర్ గుండె బాబు

**79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మెరిటో రియస్ అవార్డు**





**తేదీ15/08/25 సామాన్యుడి అస్త్రం** కమలాపూర్ మండలం బచ్చుల శ్రీకాంత్ 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా కమలాపూర్ మండల ఎంపీడీవో గుండె బాబుకు మెర్టోరియస్ అవార్డు అందజేశారు మండలానికి అంకితభావంతో పని చేసి మంచి పేరు సంపాదించిన బాబును ప్రజలు అభినందించారు ఉన్నత పదవులు అదిరోహించాలని మండల ప్రజలు ఆకాంక్షించారు

## రామగుండం ట్రాఫిక్ సీఐకి ప్రశంసపత్రం



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని ఆగస్టు 15:** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు కు రామగుండం సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సిఐ గా విధులు నిర్వర్తిస్తున్న రాజేశ్వరరావు అంకిత భావంతో పనిచేయడంతో పాటు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంస పత్రాన్ని అందజేశారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయనను గోదావరిఖని ట్రాఫిక్ ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ :

**– మాజీ అధ్యక్షుడు పోలోజు బ్రహ్మచారి**



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం (అమనగల్ ): అమంగల్ పట్టణ కేంద్రంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వాళ్లకు ఘన నివాళి అర్పించారు. ఈ వేడుకల్లో స్వర్ణకార సంఘం నాయకులు జగదీశ్వర చారి సురేష్ చారి శ్రీనివాస్ చారి చంద్రమౌళి చారి రామకృష్ణ చారి జగన్ చారి సెగన్ చౌదరి అనిల్ చారి సాయికుమార్ చారి మధు చారి లక్ష్మీపతి చారి చందు చారి కిట్టు చారి తదితరులు పాల్గొన్నారు.

## ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు .

**సామాజిక సేవలో ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ**




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి.కరీంనగర్ జిల్లా ఇంచార్జ్:** ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడంలో జమ్మికుంట మండలం మడిపల్లి ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ముందుంటుందని మాట్ల రాకేష్ అన్నారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ నాయకులను స్మరించుకుంటూ ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు 17 మంది సభ్యులు రక్తదానం చేయడం జరిగింది అనంతరం ఐకాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం ఇవ్వడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ముందు ముందు అనేక సామాజిక కార్యక్రమాలు చేపడతామని ఇలాంటి కార్యక్రమాలను ఎన్నో ఏర్పాటు చేపడతామని అన్నారు

## ఘనంగా79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని

**ఆవిష్కరించిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కాసర్ల అనిల్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం ప్రతినిది కరీంనగర్ జిల్లా ఇంచార్జ్:** మంలంలోని కొండపాక గ్రామంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కాసర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మనకు స్వతంత్రం వచ్చి నేటికీ 79 సంవత్సరాలు దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహాను భావులను త్యాగాలను స్మరించుకుంటూ.వారి త్యాగాలను ఎత్తిపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రేణుక ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ రాజయ్య స్వతంత్ర సమరయోధుడు మాధవరెడ్డి. మాజీ సర్పంచ్ దాట్ల వీరస్వామి మాజీ సర్పంచ్ పెద్దపల్లి రాజయ్య మున్నూరు కాపు వైస్ ప్రెసిడెంట్ దాట్ల శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి దాట్ల దుర్గాప్రసాద్. ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాస్. దాట్ల మోహన్. కాసర్ల కుమారస్వామి. దాట్ల రాజకుమార్. కాసర్ల సమ్మయ్య కాసర్ల బుచ్చయ్య దాట్ల సమ్మయ్య దాట్ల రవి. కాసర్ల శ్రీనివాస్. దాట్ల శ్రీనివాస్. కాసర్ల కేశవులు. దాట్ల రామయ్య. దాట్ల రాజయ్య. ఫీల్డ్ అసిస్టెంట్ గోదా రఘు. ఆశ వర్కర్ కోడిపెల్లి. జయంత. పానుగంటి శారద. నాయకులు గ్రామ యువకులు.తదితరులు పాల్గొన్నారు.